సమాజ సేవలో డాక్టర్ల పాత్ర కీలకం

- నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట టౌన్, అక్టోబర్ 6: సమాజ సేవలో డాక్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి డాక్టర్లపై కొందరు భౌతిక దాడులకు పాల్పడడం దురదృష్టకరమని ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో హైదరా బాద్‌లోని టీఎక్స్ హాస్పిటల్, నారాయణపేట లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పీడియాట్రిక్, కార్డియాక్, స్క్రీనింగ్ శిబిరం, మెగా హెల్త్ క్యాంప్‌ను ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైద్య వృత్తి పవిత్రమైనదని, డాక్టర్లు సమాజ సేవలో తనవంతు పాత్రను పోషిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వ హిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు, టీఎక్స్ హాస్పిటల్ సిబ్బంది అభినందించారు. అనంతరం వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హరినారాయణ భట్టడ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాఘవేంద్రరెడ్డి, భీమయ్యగౌడ్, ఆత్మారాం ఎడ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ శివా డ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగోపాల్, కౌన్సిలర్ సలీం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులు రాణించాలి..

ధన్వాడ, అక్టోబర్ 6: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులు రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ధన్వాడ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వ హించిన మండల స్థాయి పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, గొడవలు లేకుండా క్రీడా పోటీల్లో పాల్గొనాలన్నారు. క్రీడలతో యువత రాణించి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే బ్యాటింగ్ చేయగా బీజేపీ నారాయణపేట అధ్యక్షుడు శ్రీనివాసులు బౌలింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. పదిరోజులపాటు నిర్వహించే పోటీల్లో విజేతలకు రూ.50 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.25వేలు నగదుతోపాటు ట్రోఫీని అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి, నాయకులు ఉదయభాను, గోవర్ధన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రహమాన్‌ఖాన్, రాంచంద్రయ్య, లక్ష్మణ గౌడ్ మల్లయ్య, మాధవ రెడ్డి, సుధకర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, సందరవి, రమేశ్‌కుమార్, చక్రి, అజీమొద్దీన్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

తారేశ్

మాగనూరు, అక్టోబర్ 6 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి తారేశ్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ రాకేశ్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. 10వ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు గానూ నారాయణపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-18 పోటీల్లో తారేశ్ 60 మీటర్ల రన్నింగ్, లాంగ్‌జంప్‌లో మొదటిస్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 7,8 తేదీల్లో హనుమకొండలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో నారాయణపేట జిల్లా తరఫున పాల్గొననున్నట్లు తెలిపారు.

సొంత ఖర్చుతో రోడ్డు మరమ్మతు

రోడ్డు మరమ్మతు చేయిస్తున్న మాజీ సర్పంచ్

నారాయణపేటరూరల్, అక్టోబర్ 6: మండలంలోని ఊటకుంటతండాకు వెళ్లే రహదారి భారీ వర్షాల కారణంగా గుంతలమయంగా మారి వాహనదారులకు తీవ్ర ఇబ్బం దులకు గురిచేసింది. దీంతో వాహనదారులు మాజీ సర్పంచ్ సీతమ్మవెంక ట్రాయక్ దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే స్పందించి తన ఉదారతను చాటు కొన్నాడు. భర్త వెంక ట్రాయక్ సొంత డబ్బుతో గుంతల మయంగా మారిన రోడ్డుపై మొర్రం వేయించి జేసీబీతో లెవల్ చేయించారు. సొంత డబ్బులతో రోడ్డు బాగు చేయించిన మాజీ సర్పంచ్‌ను తండా వాసులు అభినందించారు.

వంట గది నిర్మాణానికి విరాళం

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల) అక్టోబర్ 6 : కౌకుంట్ల మండలంలోని పేరూరు శివారులో వెలిసిన అడవి ఆంజనేయ స్వామి ఆలయానికి శనివారాల్లో అలాగే శ్రావణమాసంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. ఆలయ ఆవరణలో చెట్టు కిందనే నైవేద్యాలు వండి స్వామివారికి సమర్పిస్తారు. దీంతో కౌకుంట్లకు చెందిన భాస్కర్ వంట గది నిర్మాణానికి రూ.80 వేల విరాళాన్ని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందించగా, పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు మరియు సంబంధించిన వ్యక్తులకు తెలియజేయడమేమనగా, నా క్లయింట్ అయిన శ్రీ మల్లేశ్ కుమార్ కంచరి తండ్రి భీమప్ప కంచరి, నివాసము దిల్‌సుఖ్‌నగర్, కె.వి.రంగారెడ్డి హైదరాబాద్ గారు భూమి సర్వే నెంబర్ 9/అ విస్తీర్ణం 1.00 ఎకరా, ఇందుకు హద్దులు ఉత్తరం: రోడ్డు, దక్షిణం: మహబూబ్‌నగర్ నుండి నాగర్‌కర్నూల్ రోడ్డు, తూర్పు; ఉదయ భాను భూమి సర్వే నెంబరు 18, గోప్లాపూర్ గ్రామము, మండలము భూత్పూర్, మహబూబ్ నగర్ జిల్లా గల భూమిని ఏ. మల్లికార్జున్ తండ్రి అనుప రాములు, నివాసం హరిజన్ వాడ, భూత్పూర్ గ్రామము మరియు మండలము మరియు జిల్లా మహబూబ్‌నగర్ గారి వద్ద నుండి రిజిస్టర్ దస్తావేజు నెం.1380/2024, తేది:12-09-2024 ద్వారా కొనుగోలు చేసి ఖరీదు భూమిపై స్వాధీన హక్కు భుక్తాలు పొందడము జరిగినది.

కావున పై తెలిపిన విషయములో యెవ్వరికి గాని ఎలాంటి అభ్యంతరము ఆక్షేపణలు వున్న వారములోగా మా అడ్రస్‌కు తెలుపగలరు. వారము తరువాత ఎలాంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు చెల్లనేరవు. అంతేకాక ఎవ్వరికి ఎలాంటి అభ్యంతరము లేదని భావించబడును.

తేది: 05-10-2024
మహబూబ్‌నగర్

K. ANAND RAO B.Com., LL.B.,
ADVOCATE , # 1-2-123/3/C, Station Road
Mahabubnagar. Cell: 9441016518

పీడీఎస్ బియ్యం పట్టివేత

నారాయణపేటరూరల్, అక్టోబర్ 6: మండలంలోని అభంగాపూర్‌లో శివలీల కిరాణ దుకాణంలో 14 క్వింటాళ్లు, శెట్టి శేఖర్ ఇంట్లో 2.30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకొని డీటీ పంచనామా అనంతరం ఇరు వురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాముడు తెలిపారు.

మొక్కజొన్న కొనుగోలు

నవాబ్‌పేట, అక్టోబర్ 6 : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు ఆదివారం 3వేల బస్తాల మొక్క జొన్న వచ్చినట్లు మార్కెట్ కార్యదర్శి రమేశ్‌కుమార్ తెలిపారు. మొదటి రకం క్వింటాకు రూ. 2,490, రెండో రకానికి రూ.2,121, మూడో రకానికి రూ.1,515 ధర పలికినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-331783-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

నవాబ్‌పేట్ : లలితా త్రిపుర సుందరీదేవీగా దర్శనమిస్తున్న ఫత్తేపూర్ మైసమ్మ

నారాయణపేట : సిద్ధిధాత్రి దేవిగా మల్లాంబిక మాత

మాధవరంలో లలితాత్రిపుర సుందరీదేవీగా..

జడ్చర్లలో అన్నపూర్ణదేవీగా దర్శమిస్తున్న అమ్మవారు

చల్లంగా చూడు తల్లీ..

మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు వేకువజాము నుంచే అమ్మవారికి అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు మండపాలు, ఆలయాల్లో అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

– నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 6

ఊట్కూర్ : భవానీ మందిరంలో దుర్గామాతను దర్శించుకుంటున్న భక్తులు

దేవరకద్ర : గోపన్‌పల్లిలో పూజలు చేస్తున్న భక్తులు

మక్తల్ : గుర్లపల్లిలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

మక్తల్ : తులాభారం నిర్వహిస్తున్న భక్తులు

న్యూమోతినగర్‌లో పూజలు చేస్తున్న అర్చకులు

మాజీ ఎమ్మెల్యే ఆల పూజలు..

అమిస్తాపూర్‌లో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, అక్టోబర్ 6 : పట్టణంలోని అమిస్తాపూర్ శివారులోని జ్ఞాన సరస్వతీ ఆలయంలో అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం అన్నపూర్ణదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఓవర్ లోడ్‌తో రైతుల అవస్థలు

మూసాపేట, అక్టోబర్ 6 : మండలంలోని నిజాలపూర్‌లో ఓవర్ లోడ్‌తో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గ్రామంలోని శేరి రాములు, గడ్డ మీది కృష్ణయ్య పేరుపై ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు సుమారుగా సన్న, చిన్న కారు 16మంది రైతులకు వ్యవసాయ మోటర్లు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే పది రోజుల కిందట ట్రాన్స్‌ఫార్మర్ ఓవర్ లోడ్‌తో కాలిపోయింది. విషయం విద్యుత్ అధికారులకు చెప్పడంతో వాగుపెద్దగా పారుతుందని, తర్వాత మారుద్దామని చెప్పడంతో సొంతగా రూ.20వేలు ఖర్చు పెట్టి జేసీపీ సహాయంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వాగు మధ్యలో నుంచి తీసు కొచ్చారు. అందుకు విద్యుత్ సిబ్బంది చొరవ తీసుకొని జడ్చర్లకు తీసుకెళ్లి మరమ్మతు చేయించారు. తీసుకొన్న తర్వాత ఆన్ కాలేదు. దీంతో మళ్లీ రూ.20వేలు ఖర్చు చేసి వాగు దాటించి మరమ్మతు చేయించారు. కొన్ని గంటలు నడిచాక మళ్లీ కాలి పోయింది. ఇప్పటికే పెట్టుబడి పెరిగిపోయిందని, ఇలా వేలకు వేలు ఖర్చు పెట్టుకుంటే ఎన్ని రోజులు గడపాలని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉత్సాహంగా క్రీడాపోటీలు

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 6 : నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అడ్డాకులలో క్రికెట్, టెన్నిస్ ఆటల పోటీలను ఆదివారం డీసీసీ కార్యదర్శి విజయమోహన్‌రెడ్డి ప్రారంభించారు. అడ్డాకులకు చెందిన ఖాజా మైనొద్దీన్ విజేతలకు మొదటి బహుమతి రూ.30వేలు, రెండో బహుమతి అడ్డాకుల మాజీ ఉపసర్పంచ్ గంగుల శ్రీనివాస్‌రెడ్డి రూ.20వేలు, ట్రోఫీలను అందజేసేందుకు భానుయాదవ్ ముందుకొచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ జితేందర్ రెడ్డి, ప్రవీణ్‌చారి, రాజు, వేగనాథ్, మహేశ్‌యాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ధరణి సమస్యలు పరిష్కరించాలి

మరికల్, అక్టోబర్ 6: జిల్లా లోఆరునెలలుగా పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలను అధికారుల వెంటనే పరిష్కరించాలని బీఏస్పీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ.. మండల స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ధరణి సమస్యలు పెండింగ్‌లో పెట్టి ఇబ్బం దులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఆధికారుల నిర్లక్ష్యం కారణంగా ధరణి సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కంప్యూటర్ విద్యతో ఉపాధి

ఊట్కూర్, అక్టోబర్ 6 : కంప్యూటర్ విద్యతో ఉపాధి మార్గాలు అనేకం ఉంటాయని ఉమ్మడి మహబూబ్‌నగర్ తాజ్ దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు మహ్మద్ సలీం నవాబు అన్నారు. మండల కేంద్రంలో కంప్యూటర్ విద్య పూర్తి చేసు కున్న విద్యార్థులకు ఆదివారం ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. కార్య క్రమంలో సొసైటీ మండల అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ అహ్మద్, మహ్మద్ గౌస్, పట్టణ అధ్యక్షుడు హుస్సేన్, మదర్సా ప్రిన్సిపాల్ రహీంపాషా పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

నూతనంగా ఎన్నికైన ఎంఈవోలను సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 6 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మదన్‌మోహన్ యాదవ్ అన్నారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నూతనంగా ఎన్నికైన మదన్‌మోహన్ యాదవ్, సుధాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆదివారం జిల్లా కేంద్రంలోని పీఆర్‌టీయూ సంఘం కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మదన్‌మోహన్ మాట్లాడారు. సభ్యుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తామని అన్నారు. పీఆర్‌టీయూకు పూర్వ వైభవం తీసు కొచ్చేలా శాయాశక్తులా కృషిచేస్తానని జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే జిల్లాలో నూతనంగా ఎంఈవోలుగా బాధ్యతలు చేపట్టిన వారిని పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు బుచ్చారెడ్డి, గట్టు వెంక ట్రెడ్డి, తిమ్మారెడ్డి, గోపాల్‌నాయక్, గోపాల్ గౌడ్, మాజీ జిల్లా బాధ్యులు రఘురాం రెడ్డి, రాజ శేఖర్ గౌడ్, బుచ్చారెడ్డి, సురేశ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, అక్తర్ అహ్మద్, ఎల్లయ్య, రామచంద్రయ్య, పురుషోత్తం గౌడ్ కవి తాలెడ్డి, జయప్రద, గోపీకాంత్‌రెడ్డి, కోశాధికారి స్వామి, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

వేధింపులకు గురైతే షీ టీమ్‌కు ఫిర్యాదు చేయాలి

నారాయణపేట, అక్టోబర్ 6: విద్యార్థినులు, మహిళలు వేధింపులు, అన్యాయానికి గురైతే ధైర్యంగా షీ టీమ్‌కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పని చేస్తున్నాయన్నారు. విద్యార్థినులు, మహిళలు విద్యాలయాలు, రద్దీ ప్రదేశాల్లో వేధింపులకు గురైతే షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుతుందన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు, వీడియోలు పోస్టు చేసే ముందు వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నేరుగా సంప్రదించలేని వారు 8712670398నెంబరును సంప్రదించాలన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

బాలానగర్ (రాజా పూల్), అక్టోబరు 6 : రాజా పూల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై రవి తెలిపారు. రాజా పూర్‌కు చెందిన ఉడిత్యాల రవి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఆదివారం తెలిపారు. అలాగే కుచ్చరకల్ శివారులోని నల్లకుంట సమీపంలోని వాగులో చెన్నవెల్లికి చెందిన ఎర్ర నర్సింహులు ట్రాక్టరుతో కృత్రిమ ఇసుకను తయారు చేసేందుకు యత్నిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు.

జోరుగా వేరుశనగ సాగు

హన్వాడ శివారులో వేరుశనగ విత్తనాలు వేస్తున్న రైతులు

హన్వాడ, అక్టోబర్ 6 : మండలంలోని ఆయా గ్రామాల్లో చెరువులు, బోరు బావులు, కుంటల కింద వేరుశనగ సాగు జోరం దకున్నది. ఈ ఏడాది విస్తారంగా వర్షాలు కురియడంతో రైతులు సాగుకు సన్నద్ధమవుతున్నారు. కాగా, కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీ కింద వేరుశనగ విత్తనాలు అందించారు. ఈసారి కాంగ్రెస్ వచ్చాక అందించకపోవడంతో రైతులు దళారులతో అధిక రేట్లకు విత్తనాలు కొను గోలు చేయాల్సి వస్తున్నది. క్వింటాకు రూ.15వేలు చెల్లిస్తున్నారు. దీనికి తోడు పెట్టుబడిసాయం కూడా అందించకపోవడంతో సాగుకు అప్పులు చేయాల్సి వస్తుందని వాపో తున్నారు.

అప్పులు చేసి సాగు చేస్తున్నాం..

నాలుగు ఎకరాల్లో వేరుశనగ పంట సాగు చేస్తున్నా. క్వింటాకు రూ.15వేలు పెట్టి కొనుగోలు చేశాం. కేసీఆర్ సర్కారులో సబ్సిడీ ద్వారా విత్తనాలు ఇచ్చేటోళ్లు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెట్టుబడి సాయం లేదు, సబ్సిడీ విత్తనాలు లేవు. సాగు కోసం వడ్డీలకు వ్యాపారులతో అప్పులు చేస్తున్నాం.

– నర్సింహులు, సల్లోనిపల్లి, రైతు

ఆత్మీయ సమ్మేళనంలో కొడంగల్ బీసీ గురుకుల పూర్వ విద్యార్థులు, గురువులు

అడ్డాకులలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 6 : కొడంగల్ బీసీ గురుకుల పాఠశాల 2003-04 పదో తరగతి పూర్వ విద్యార్థులు, గురువుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం సమీపంలోని జాలీహిల్స్‌లో ఘనంగా నిర్వ హించారు. చదువు చెప్పిన గురువులకు పాదాభిందనం చేస్తూ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కొడంగల్ బీసీ గురుకుల వ్యవస్థాపక ప్రిన్సిపల్ కేశవులు, పూర్వ ప్రిన్సిపల్ జోగిరెడ్డి, ఏటీపీ నాగేశ్వర్, ట్రైబల్ వెల్ఫేర్ పెద్దమందడి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తిరుపతయ్య, ఉపాధ్యాయులు రామ రంగాచార్య, భీమయ్య, బస్వరాజు, అంజయ్య, రామయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అడ్డాకుల ఉన్నత పాఠశాలలో

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 6 : అడ్డాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వ హించారు. 2003-04 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు తమ గురువులను సన్మానించారు. కార్య క్రమంలో రవీందర్ రెడ్డి, శ్రీనివాసులు, శేఖర్, రాజు, రాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.